

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

బుధవారం, 4 జూన్ 2025

8 పేజీలు


## ఇళ్ల నిర్మాణ ప్రగతి కనబరచకపోతే

# ఉపేక్షించేది లేదు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇళ్ల ప్రగతికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించే దిశగా గృహనిర్మాణ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్ధేశించిన లక్ష్యాలను సాధించకపోతే ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. రానున్న 10 రోజుల్లో ఇళ్ల నిర్మాణాల ప్రగతి కనబడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మృతి చెందిన లబ్దిదారుల కుటుంబాల్లో లీగల్ హైర్ కలిగి ఇళ్లు నిర్మించుకోవడానికి సుముఖత తెలిపేవారు, సుముఖత లేనివారు సమగ్ర వివరాలను రేపటికల్లా అందజేయాలని ఆదేశించారు.

- తరువాయి 2లో..

# ఆరోగ్యానికి మాత్రలా యోగాసనం

- యోగాను దినచర్యలో ఒక భాగంగా చేసుకోవాలి : జిల్లా కలెక్టర్
- ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యత తెలుసుకోవాలి : ఎమ్మెల్యే పితాని





**పెనుగొండ,మేజర్‌న్యూస్:** యోగాను రోజువారీ దినచర్యలో భాగంగా చేసుకోవడంద్వారా అనారోగ్య సమస్యలు రావని, ఒక్కొక్క ఆసనం ఒక్కొక్క మాత్ర లాగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం ఉదయం పెనుగొండ మండల కేంద్రంలోని చారిత్రాత్మకమైన శ్రీ నగరేశ్వర మహిషాసుర మర్ధిని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ఆవరణ నందు యోగాంధ్ర- 2025లో భాగంగా సుమారు రెండు వేల మందితో నిర్వహించిన యోగా అభ్యాసన కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారిణి,యోగ మాస్టర్ ట్రైనర్ బి. శిరీష, ఆయుష్ శాఖ యోగా గురువులు బడుగు చంద్రశేఖర్, పడాల రామచంద్రారెడ్డి యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా వింటూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ఆసనాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ,మండల,జిల్లాస్థాయిలో మే21నుంచి జూన్21వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. శాసన సభ్యులు పితాని సత్య నారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపాల్గొను యోగ కార్యక్రమానికి 5లక్షల మంది ప్రజలుపాల్గొనాలనిరాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యత తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నెలరోజుల

- తరువాయి 2లో..

# 8 ఏళ్ల బాలికపై వృద్దుడి అత్యాచారం

### - నిందుతుడి గొంతు కోసిన బంధువులు

**ఆకివీడు,మేజర్‌న్యూస్ :** ఆకివీడులో ఘోరం జరిగింది. 8 ఏళ్ల బాలికను ఒక వృద్దుడు అత్యాచారం చేసిన ఘటన చోటు చేసుకుంది. మాంసం వ్యాపారి షేక్ మీరా బాలిక పై ఆత్యాచారం చేశాడు. ఆ బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ ఉండడంతో ప్రభుత్వాసుపత్రికితీసుకెళ్లగా బయటపొక్కిన విషయం. బాలిక తల్లిదండ్రులు తిరుపతి నుంచి ఇక్కడికి వచ్చిబడ్డీకొట్టు నడుపుకుంటున్నారు. పోలీసుల అదుపులో నిందితుడు.కాగా అత్యాచార నిందితుడిపై బాలిక తరపు బంధువు ఒకరు ఇనుప రేకుతో దాడి చేయగా నిందితుడికి గొంతు భాగంలో తీవ్ర గాయం అయింది.





రక్త స్రావం జరిగింది. దీనితో అత్యాచార నిందితుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.

## ఎంపి పాకా సత్యనారాయణకి

# ఘన స్వాగతం

### - పలికిన కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ ,ఎమ్మెల్యే కామినేని





**కైకలూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద ఇటీవల రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికయ్యి మంగళవారం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటి సరిగా కైకలూరు విచ్చేసిన పాకా సత్యనారాయణకి ఘన స్వాగతం పలికి అభినందన సభ ఏర్పాటు చేసిన గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్. ఈ సభకు ముఖ్య అతిధులుగా కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు.సందర్భంగా కామినేని మాట్లాడుతు ముందుగా మృధుస్వభావి, నిగర్వి పాకా సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలుపుతూ లాభం ఆశించకుండా కష్ట పడితే దానంతట అదే వస్తాది అని సత్యనారాయణ జీవితం మరొక సారి చూపించింది.దానికి నిదర్శనమే ఇప్పుడు వారికీ వచ్చిన ఈ రాజ్యసభస్థానం.అలానే దీంట్లో గొప్పవిషయం ఏమిటంటే స్నేహాన్ని కూడా రాజకీయం ఇలా పదవులతో కలిపిద్దా అనే దానికి ఈరోజు బీజేపీ పార్టీ శ్రీకారం చుట్టింది. కేంద్ర మంత్రి వర్మ, పాకా సత్యనారాయణ అత్యంత సన్నిహితులు. చాలా కాలం కలిసి తిరిగారు, కలిసి జీవించారు ఇప్పుడు ఇద్దరు కలిసి

- తరువాయి 2లో..

# జాతీయ స్థాయి క్రీడాకారిణి కుసుమను స్ఫూర్తిగా తీసుకోవాలి



### - మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాఠశాలలో చదివే విద్యార్థులందరూ కూడా లాంగ్ జంప్ ఛాంపియన్షిప్ క్రీడాకారిని రావాడ కుసుమ ను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో లాంగ్ జంప్ క్రీడ లో ఛాంపియన్షిప్ సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామానికిచెందిన రావాడ కుసుమను అభినందిం చారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు అందరూ కూడా కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రతిభ ని కూడా వెలికి తీసే విధంగా కృషి చేయాలని కోరారు.

- తరువాయి 2లో..

# పాత కక్షలు పురస్కరించుకొని వ్యక్తిపై దాడి

## : బైక్ అపహరణ

## - నిందితుల అరెస్టు :14 రోజులు రిమాండ్



**కైకలూరు,మేజర్‌న్యూస్:** పాత కక్షలు పురస్కరించుకొని ఒక వ్యక్తి పై దాడి చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి బుల్లెట్ బైక్, కత్తి స్వాధీన పరుచుకున్నారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామ శివారులో గల జాన్‌పేట ప్రాంతంలో పాత కక్షలు పురస్కరించుకొని దాడి చేసిన ఘటన పై బాధితుడు మర్రి రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కైకలూరు టౌన్ పోలీసులు తక్షణమే స్పందించి నిందితులను అరెస్ట్ చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. ఆటపాక గ్రామానికి చెందిన మర్రి రాము అతను వ్యక్తిగత పనుల నిమిత్తం తన స్థలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా, జాన్‌పేటకు చెందిన కుమ్మరిగుంట మదన్ కుమార్,రాయినూతల విజయ్ అనే ఇద్దరు వ్యక్తులు పాత గొడవలను పురస్కరించుకొని, దేవుడు మాన్యం చెరువు వద్ద అతడిని అడ్డగించి బైక్ తాళం ఇవ్వమని బెదిరించారు. రాము తాళం ఇవ్వకపోవడంతో నిందితులు అతనిపై దాడి చేసి కొట్టారు. అనంతరం మదన్ కుమార్ తన వద్ద ఉన్న చాకుతో బెదిరించి రాముని చంపుతామని చెప్పి, బలవంతంగా బైక్ తాళం తీసుకొని బుల్లెట్ బైక్‌ను అపహరించారు. సంఘటనా స్థలంలో రాము కేకలు విని స్థానికులు వచ్చి అతనిని కాపాడగా, నిందితులు బైక్‌తో అక్కడి నుండి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు,టౌన్ ఎస్సై వెంకట్ కుమార్ కేసు నమోదు చేసి,తక్షణమే దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితులు మదన్ కుమార్, విజయ్ లనుఅరెస్ట్ చేసి, వారి వద్ద నుండి. అపహరించిన బుల్లెట్ బైక్ ఉపయోగించిన చాకు (కత్తి) స్వాధీనం చేసుకొని,నిందితులను కైకలూరు న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు వారు 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలుఈ తరహా చట్ట విరుద్ధ కార్యకలాపాలను ఎక్కడైనా గమనించినచో డయల్ 112 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు వెంటనే సమాచారం అందించిన పది నిమిషాలు వ్యవధిలో బాధితులకు పోలీసు వారు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చినారు.

## రాజ్యసభ సభ్యులు 'పాకా'కు ఘన స్వాగతం పలికిన గారపాటి,బిజెపి నాయకులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణకు కలపర్రు వద్ద బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి తోపాటు జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇటీవల ఢిల్లీలో ఎంపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మంగళవారం గన్నవరం విమానాశ్రయం నుండి ఏలూరు మీదుగా భీమవరం వెళ్తున్న పాకా సత్యనారాయణను కలపర్రు వద్ద గారపాటి చౌదరి, బిజెపి నాయకులు శాలువాతో సత్కరించి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తించే పార్టీ బిజెపి అని, క్రమశిక్షణతో పార్టీలో సుదీర్ఘకాలం నుండి పనిచేసిన పాకాకు రాజ్యసభ పదవి దక్కిన భూపతిరాజు శ్రీనివాస వర్మకు ఎంపీగా కేంద్రమంత్రిగా అవకాశం దక్కిన అది బిజెపి లోనే సాధ్యమని గారపాటి చౌదరి అన్నారు

. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, ఉంగుటూరు నియోజకవర్గం కన్వీనర్ శరణాల మాలతి రాణి, దెందులూరు నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి చైతన్య, బీసీ నాయకులు అశోక్ గౌడ్, అడపా శోభారాణి, నగరపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి పాకా సత్యనారాయణకి ఘన స్వాగతం

మొదటిపేజి తరువాయి

పార్లమెంట్ కు వెళ్తారు. అపూర్వ సన్నివేశాలు ఒక్కోసారి ఇలా జరుగుతాయాని వారి స్నేహాన్ని కొనియాడారు. ఈ సభకు మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు,జిల్లా బీజేపీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వికసించిన మే పుష్పం

**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిన శ్రీనివాస్ ఇంటి ఆవరణ పూలకుండీలో మంగళవారం ఉదయం మేపుష్పం వికసించటంతో చూపర్లను కనువిందు చేసింది.



# వర్మీ కంపోస్ట్‌లో సంపద సృష్టించాలి

## - చేబ్రోలు పంచాయతీని ఆదర్శంగా తీసుకోండి : డిఎల్‌పిఓ

**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్ :** బుట్టాయగూడెం పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఓ మహ్మద్ రజఉల్లా అన్నారు. బుట్టాయగూడెం లోని వర్మీ కంపోస్ట్ సంపద కేంద్రాన్ని మంగళవారం అయన సందర్శించి పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ లాభదాయకంగా ఉండేలా చేయాలనీ సూచించారు. గతంలో సంపద కేంద్రం బాగుండేదని దీనికి పూర్వవైభవం వచ్చేలా చేయవలసిన భాద్యత మీపై ఉందనితెలియజేసారు.ఉన్న వనరులను వినియోగించుకోవాలని చెప్పారు. జిల్లాలోని చేబ్రోలు పంచాయతీ ని ఆదర్శం గా తీసుకో వాలనిఅన్నారు.చేబ్రోలు పంచాయతీలో ఎక్కడ చెత్త కనిపించదని అక్కడికి వెళ్లి చూస్తే అవగాహన వస్తుందని తెలియజేసారు. తడి చెత్త పొడి చెత్తపై ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లకు అవగాహన కల్పించాలని సూచించారు. తరచూ అవగాహన సదస్సులు పెట్టటం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని అయన పేర్కొన్నారు.అలాగే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి తనకు ఇవ్వాలని అన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు ఈఓపిఆర్‌డి శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ దేవప్రియుడు, గుమస్తా రామకృష్ణ, జయరాజు తదితరులు ఉన్నారు.



## ఇళ్ల నిర్మాణ ప్రగతి కనబరచకపోతే ఉపేక్షించేది లేదు

మొదటిపేజి తరువాయి

ప్రగతి తక్కువగా ఉన్నమండలాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఫేజ్-3 ఇళ్ల నిర్మాణాల కాంట్రాక్టర్లతో హౌసింగ్ ఎఈ, డిఈలతో కలిసిఇళ్లనిర్మాణాలు చేపట్టి నూరుశాతం పూర్తి చేయడంపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి డి. సత్యనారాయణ, జిల్లాలోని పలువురు డిఈలు, ఏఈలు, హాజరయ్యారు.

## ఆరోగ్యానికి మాత్రలా యోగాసనం

మొదటిపేజి తరువాయి

పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 7.84 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 9న భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం,16 పేరుపాలెం బీచ్ ఇలా 4 పర్యాటక ప్రదేశాలను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. 19న ప్రత్యేకంగా 5 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 9వ తేదీన భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించే యోగ అభ్యసన కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు,డీఎస్పీ డా.శ్రీ వేద, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, తహసిల్దార్ జి.అనిత కుమారిఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి, గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారిణి కుసుమను స్ఫూర్తిగా తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

వీరవాసరం మండల పరిషత్ మెయిన్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న కుసుమ ప్రతిభను ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవల్లి రమేష్ గుర్తించి హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో జాయిన్‌చేసి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఎన్నో జాతీయస్థాయి పథకాలు, అవార్డులు రివార్డులు పొందిన కుసుమను, ఆమెను ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు రమేష్ ను మంత్రి నిమ్మల దుస్సాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ కుసుమ బెంగళూరులో 2023లో జరిగిన లాంగ్ జంప్ ఈవెంట్లో, చండీగఢ్ పంజాబ్లో సీనియర్ అండర్ 23 ఈవెంట్ లో జాతీయ అథ్లెట్ గా ఛాంపియన్షిప్ సాధించిందని వివరించారు. త్వరలో జపాన్ లో జరగబోయే ఏషియన్ గేమ్స్ లో కూడా కుసుమ పాల్గొనబోతోందని ఉపాధ్యాయుడు రమేష్ వివరించారు.

## నేటి నుండి పూళ్ళ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పూళ్ళ 33/11కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, కొత్త విద్యుత్ లైన్లు వేయుట వంటి కార్యక్రమాలు కొనసాగు తున్నట్లు ఏలూరు ,ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెఎం అంబేద్కర్ తెలిపారు.

దీనిలో భాగంగా ఈనెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు కార్యక్రమాలు కొనసాగనున్నాయన్నారు. దీని కారణంగా కురెళ్ళగూడెం 11కె.వి. ఫీడర్ తో పాటు, పెద్ద లింగం పాడు, చిన లింగం పాడు ఆవాస ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. మరమ్మతులు కొనసాగు తున్న ప్రాంతాలలో నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి



– 30వ తేదీ వరకు బాల కార్మిక వ్యతిరేక మాసోత్సవ అవగాహన

**ఏలూరు,మేజర్ న్యూస్** : బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలను, ఈ చర్యలకు పాల్పడే వారిపై తీసుకునే చట్టపరమైన అంశాలను విస్తృతంగా అవగాహన పరచాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశపు మందిరం నందు కార్మికశాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో భాగంగా కార్మిక శాఖ చే బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం నకు సంబంధించిన అవగాహన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ బాల,కౌమార కార్మిక వ్యవస్థ చట్టం- 1986 (సవరణ చట్టం 2016) మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తి లో అయినా 14 నుంచి 18 సంవత్సరాలలోపు బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకొని పనిచేయించినా చట్టప్రకారం నేరమన్నారు.బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికుల గురించి ఏదైనా ఫిర్యాదుకై చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ని సంప్రదించవచ్చునన్నారు. ఈ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడంలో డివిజన్ స్థాయిలో పోలీసు,రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకొని కార్మిక వ్యవస్థ ముందుకు వెళ్లడం ద్వారాసత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. 12నుంచి ఏలూరు అర్బన్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు.జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ సెక్షన్ 3ఎ కింద 14 సంవత్సరాల వయసు నిండిన 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాని కౌమార వయస్సులో ఉన్న వారి చేత నిర్దేశిత ఏ,బి షెడ్యూల్లో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు,ప్రక్రియలో పని చేయించుకోవడం లేక పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపకార్మిక కమీషనరు పి.శ్రీనివాస్, అసిస్టెంట్ కార్మిక కమీషనరుజి.నాగేశ్వరరావు,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.సుబ్బారావు,సోషల్ వెల్ఫేర్ జెడిఎం.ముక్కంటి,డిఎంహెచ్ఓ డా.ఆర్. మాలిని,ఐసిడిఎస్ పిడి.పి.శారద,డిసిపివో డా.సిహెచ్ సూర్యచక్రవేణి, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి డిపో సిఐ ప్రవర్తన కు నిరసనగా ఆందోళన



**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏపీఎస్ఆర్టీసీ ఏలూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి డి ఆంజనేయులు పై డిపో సిఐ దురుసు ప్రవర్తన కు నిరసనగా మంగళవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజీ ముందు ఆందోళన చేపట్టారు. ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు డిపో గౌరవ అధ్యక్షులు వై శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి ఆంజనేయులు పట్ల సిఐ అలా ప్రవర్తించడం సరైంది కాదని ఆయన అన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,కమిటీ సభ్యులు పట్ల ఆర్టీసీ అధికారులు,సూపర్వైజర్లు చిన్న చూపు చూస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెహికల్ కండిషన్స్ మెరుగుపరచాలని పదేపదే మేనేజ్మెంట్కు చెప్పుచుండగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన తెలిపారు. డిపోలో కనీస మౌలిక వసతులు లేవని వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి డి. ఆంజనేయులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతామని, బుధవారం నుండి నాన్ కోపరేషన్ పాటిస్తామని తెలిపారు. నిరసన కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో నాయకులు వీఎస్ నారాయణ,ఎండి రమేష్, పీకే బి రాజు, పి శ్రీహరి తదితరులు నాయకత్వహించారు.

# గిరిజన ప్రాంతంలో ఉద్యానవన ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లపై అవగాహన





– సింగిల్ విండో ద్వారా 52 పరిశ్రమలకు అనుమతులు

– 6 పరిశ్రమలకు రూ.44.66 లక్షలు ప్రోత్సాహకాలు

**ఏలూరు,మేజర్న్యూస్** : జిల్లాలోని గిరిజన ప్రాంతంలో ఉద్యానవన సంబంధిత,ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటుపై అవగాహన కలిగించేందుకు ఏజెన్సీ ప్రాంతంలో వర్క్ షాప్ నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యానవన సంబంధిత, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు నెలకొల్పే విధంగా ఉద్యానశాఖ, ఐటిడిఏ అధికారులు సమన్వయంతో వర్క షాప్ నిర్వహించాలన్నారు. పిఎం విశ్వకర్మపథకంకు సంబంధించి ప్రగతి తీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ పథకం కింద బ్యాంకు రుణాలు మంజూరైన రుణాలు తీసుకునేందుకు లబ్దిదారులు ముందుకు రాకపోవడానికి గల కారణాలను గుర్తించాలన్నారు. ఇందుకు సంబంధించి రానున్న 15 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని ఎల్డిఎంను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సింగిల్ విండో కింద ధరఖాస్తు చేసుకున్న 52 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్లో 51 మంది పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. మిగిలిన ఒక ధరఖాస్తుకు సంబంధించి లీగల్ అండ్ మెట్రాలజీ వారివద్ద పెండింగ్ లో ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంపై సరైనరీతిలో స్పందించని అధికారికి షోకాజ్ నోటీసు జారీచేయాలని ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి ఆరు పరిశ్రమలకు రూ. 44.66 లక్షలు ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది. ఆటోనగర్ సంబంధించి కోర్టుకేసుకు సంబంధించి జిపిని సంప్రదించాలని ఎపిఐఐసి జెడ్ఎంను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, ఎపిఐఐసి జెడ్ఎం కె.బాబ్జి, ఉద్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్,కార్మిక శాఖ ఉప కమీషనర్ పి. శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు,జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు , సోషల్ వెల్ఫేర్ జెడి యం.ముక్కంటి, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోడూరు ఆర్‌అండ్‌బి రహదారి సొగసు చూడతరమా ?

– 3 కి.మీ రహదారి పొడవున గుంతలే

– భారీ వాహనాలతో చిధ్రమైన మార్జిన్లు



**ముదినేపల్లి ,మేజర్న్యూస్** : ఆర్అండ్‌బి ప్రధాన రహదారిని తారు రోడ్డుగా నిర్మాణం జరిగింది. నిర్మాణం జరిగిన మరుసటి నాటి నుండి చేపల చెరువులకు మేతతో ట్రాన్స్ పోర్ట్ భారీ వాహనాల రాకపోకలతో రహదారి నామరూపాలు కోల్పోయింది. తమ ధనార్జన , స్వార్థానికి టన్నుల బరువు లారీలు వెళ్లడంతో ఈ పరిస్థితినెలకొంది.ముదినేపల్లిమండలంకోడూరు గ్రామపంచాయతీకి ప్రధాన రహదారి నుండి కోడూరు వెళ్ళాల్చిన ఆర్ అండ్ బి రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. గ్రామం నుండి గుడివాడ-ముదినేపల్లి వెళ్లాలంటే 3కి.మీ దాటి వెళ్ళాలి. బస్సు సౌకర్యం లేదు. విద్యార్థులు ,మహిళలు, గ్రామస్తులు ఏదైనా వాహనం ఉంటేనే ప్రయాణం. రహదారిపై ప్రయాణం చేయడమంటే సాహస యాత్రే అడుగడుగున గోతులు రహదారి రెండు వైపులా కందకాలులు,వర్షం పడితే చెరువులే , రహదారిపై ప్రయాణం చేస్తున్న వాహనదారులు పల్టీ కొడుతున్నారు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోరు. అధికారులు కన్నెత్తి చూడరు. మండలంలో ఇలాంటి రహదారి మరొకటి ఉండదు. ఈదుస్థితిని పట్టించుకునే వారు లేరు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా టెండర్లు పిలవాలని సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 5న రంగాపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**లింగపాలెం,మేజర్న్యూస్** : లింగపాలెం మండలం ధర్మాజీగూడెం 132 కె.వి సబ్ స్టేషన్ క్రొత్త లైన్లు ఏర్పాటు కొరకు ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రంగాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కె.వి ఇండస్ట్రియల్ ఫీడర్ ,11 కె.వి వేములపల్లి ఫీడర్ లకు విద్యుత్ నిలుపుదలచేయునఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కె.ఎమ్.అంబేద్కర్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి



**వేలేరుపాడు,మేజర్ న్యూస్** : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజ పంథా పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కె గౌస్ డిమాండ్ చేశారు.కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా చట్ట బద్ధం గా ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. మంగళ వారం మెట్ట గూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పడమరమెట్ట గ్రామం తో పాటు 45.72 కాంటూరు లో గల కొర్రాజుల గూడెం,చాగరపల్లి ,శివకాశి పురం,నడిమి గొమ్ముకాలని,వసంత వాడ,మద్ది గట్ల,పాత పూచిరాల కాలని,పూచి రాల,గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల 41.15 కాంటూరులో చేర్చిన 14 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ బిల్లులు ఆమోదించాలని పేర్కొన్నారు. అనేక ఏళ్లుగా మండలం పై ఆధారపడి జీవిస్తున్న నిర్వాసితులను వేరు వేరుగా విభజించి కాలం వెళ్ళ దీ స్తున్నారని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపు ప్రభావిత గ్రామాలు అభివృద్ధికి నోచుకోని పరిస్థితి నెలకొందని అన్నారు.అభివృద్ధి ఆపేసి ప్యాకేజీ చెల్లించకుండా నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సిరికొండ రామారావు, కట్టం ముత్యాల రావు,యం పిటీసీ రత్తమ్మ,సర్పంచ్ లు రంగమ్మ, సోడే విజయ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు,అస్వస్థులకు, వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్

## - రేషన్ పంపిణీ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్‌న్యూస్:**దివ్యాంగులు,దీర్ఘకాలికఅస్వస్థులు, వయోవృద్ధులు రేషన్ సరుకులు పొందడంలో చింత లేదని, వారి ఇంటి వద్దనే డీలర్లు అందజేస్తున్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు మంగళవారం భీమవరం పట్టణం ఏడవ వార్డు గాంధీనగర్ లో స్థానిక రేషన్ డీలర్ నారి నరసింహారావు దీర్ఘకాలం అస్వస్థతతో మంచానికే పరిమితమైన గుమ్మళ్ళ రామారావు, వయోవృద్ధులు సిద్ధిరెడ్డి రామారావు కుటుంబాల ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేస్తున్న రేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా రేషన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జూన్ నెలనుండి మీఇంటి వద్దకేడీలర్‌స్వయంగా వచ్చి రేషన్ అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంలో ఆ కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రేషన్ వాహనం ఒక ప్రాంతంలో ఉంచితే అక్కడికి వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వచ్చేదని,అడుగు వేయలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులు, వయోవృద్ధులైన అయిన మాకు ఆ కాస్త దూరం కూడా చాలా భారంగానే ఉండేదన్నారు. మాలాంటి వారికి రేషన్‌అందజేసే భారాన్ని రేషన్ డీలర్ పై ఉంచి,ఇంట్లోకి తెచ్చిఇచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడంచాలా హర్షించదగిన విషయం అన్నారు.జిల్లాలోని మొత్తం 1,052 చౌకధరల దుకాణాల పరిధిలో 5,58,019 రేషన్ కార్డులు ఉండగా,జూలై మూడు నాటికి 1,78,583 మంది లబ్ధిదారులు స్వయంగా చౌక ధరల దుకాణానికి వచ్చి రేషన్ తీసుకు వెళ్ళడం జరిగిందని, 32 శాతం రేషన్ పంపిణీ పూర్తయింది అని తెలిపారు.అలాగేజిల్లాలో మొత్తం 70,770 మంది దివ్యాంగులు, వయో వృద్ధులు ఉండగా జూన్ 3 నాటికి 21,050 రేషన్ కార్డుదారులకు స్వయంగా డీలర్ ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందజేయడం జరిగిందన్నారు .ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మ.12 గంటల వరకు,సా.4గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సాధారణ లబ్ధిదారునికి వెసులుబాటుఉన్న సమయంలో రేషన్ షాపు వద్దకు స్వయంగా వెళ్లి సరుకులనుపొందవచ్చుఅన్నారు.మిగిలిన లబ్ధిదారులకు ప్రతినెల ఒకటో తేదీ నుండి 5వ తేదీ మధ్య మ.12 గం.ల నుండి సా.4. గంటల వరకు రేషన్ డీలర్ స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సరుకులను అందజేస్తారని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం తహసీల్దార్ రావి రవికుమార్, డీ.ఎస్.ఓసరోజ, ఏఎస్ఓ రవిశంకర్, సిఎస్ ఆర్ఐ ఏ.సురేష్, వీఆర్వో ఏ సూర్యకాంతం, తదితరులు ఉన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.25వేల సాయం

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వితరణ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం మండలం కొండ్రప్రోలు భగత్ సింగ్ కాలనీ కి చెందిన దుర్గారావు కుమారుడు గంజ శ్రీనివాస్ రైలు ప్రమాదంలో మరణించాడు. వారి కుటుంబం సభ్యులు భగత్ సింగ్ కాలనీ జనసేన పార్టీ ఇన్చార్జి కర్రీ సురేష్ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ వద్దకు గంజ శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు సహాయం కోరుతూ తీసుకువెళ్లగా తక్షణం స్పందించిన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కర్రీ సురేష్, వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, టి. గురుమూర్తి, పై బోయిన వెంకట్రావు, వెంకటేష్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ : నిబంధనలు పాటించకపోతే భారీ జరిమానాలు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్** : టి.నర్సాపురంలో మోటార్ సైకిల్, ఆటో, ట్రక్, ట్రాక్టర్ తదితర వాహనాలు నడిపేవారిని మంగళవారం రవాణా శాఖ అధికారి మదన్ అలీ తనిఖీలు నిర్వహించారు. వారికి రహదారి భద్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మదన్ అలీ మాట్లాడుతూ ముఖ్యంగా టీ. నర్సాపురం మండలంలో 14 లేదా 15 సంవత్సరాలు వయస్సు కూడా లేని పిల్లలు డ్రైవింగ్ చేస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సు లేని వ్యక్తులు చాలా మంది మోటార్ సైకిల్ తో పాటు ట్రాక్టర్లు కూడా అతివేగంగా నడుపుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపే వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగినదని వివరించారు. ముఖ్యంగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ముఖ్యమైన పత్రాలు గురించి వివరించి చెప్పారు.ముఖ్యంగా వ్యవసాయానికి ఉపయోగపడే మట్టి, ఇసుక ట్రాక్టర్లపై రవాణా నిర్వహించే వారు లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ పత్రాలు కూడా సరిగా ఉన్నాయా లేదో చూసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై గారాబంతో వాహనాలు ఇస్తున్నారని, అటువంటి చేయకూడదని సూచించారు, అలా చేస్తే భారీగా అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలా చేయటం వల్ల పిల్లలతో పాటు పెద్దలు కూడా శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. మొట్టమొదటి తప్పుగా ఆపిన మోటార్ సైకిల్ కి ఎటువంటి జరిమానా విధించడం లేదని, ఈసారి మాత్రం భారీగా జరిమానా తో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. జంగారెడ్డిగూడెం సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ఎస్ రంగనాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఇరువైపులా పాసెంజర్లను కూర్చోబెట్టుకుని ప్రయాణం చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని సూచించారు. వెహికల్ ఇన్స్పెక్టర్. వై సురేష్ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటో నడపరాదని,అతివేగం ప్రమాదకరమని, రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానం చేరాలని సూచించారు.

# బిజెపి ఆధ్వర్యంలో వ్యక్తి గత ప్రమాద బీమాలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం పట్టణ బీజేపీ క్రియాశీల కార్యకర్తలకు ఎప్పుడు ఎక్కడా లేని వ్యక్తి గత ప్రమాద భీమా పథకాన్ని పోస్ట్ ఆఫీస్‌లో కి పూర్వ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి పర్యవేక్షణ లో 75మందికి చేయించారు. ఒక్కొక్క సభ్యునికి 1000 కట్టి భీమా పథకంలో చేర్పించారు. ఈ స్కీమ్ లో ఉన్న ఏ వ్యక్తి కైనా ప్రమాదము సంబవించినప్పుడు మరణించిన లేక శాశ్వత అంగ వైఖల్యం సంభావించన ఈ భీమా పూర్తిగా వర్తిస్తాది. రూ.15 లక్షల రూపాయలు వారికీ పోస్టల్ బ్యాంకు వారు అందచేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు బోగిరెడ్డి ఆదిలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్స్ లు పాటే నాగేశ్వర రావు, వన్నెంరెడ్డి నవీన్ కుమార్,జిల్లాఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి నారాయణ, చెరుకూరి గంగాధర, యెగ్గిన సాయిబాబా, వెంకటేశ్వర రావు, గుడిమెట్ల భాస్కర రెడ్డి, అడపా రమేష్ కుమార్, గట్టిం నవీన్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పడాల కావ్య లిఖిత, పట్టణ మహిళా మోర్చాఅధ్యక్షురాలు సూర్య కుమారి, సింధు పైడికొండల, కర్రి విజయ లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలను ఖండించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పలనాయుడు



ఏలూరు,మేజర్ న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచి ఘోరాతి ఘోరమైన ఓటమిని చవిచూసిందని ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు విమర్శించారు. ఈనెల 4 న ప్రజా ప్రభుత్వాన్ని (కూటమి ప్రభుత్వం) వ్యతిరేకిస్తూ వెన్నుపోటు దినంగా నిరశన తెలుపుతామని వైసీపీ అధిష్టానం పిలుపు నివ్వడం సిగ్గు చేటని ఆయన మండిపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేదలకు పింఛన్లు పెంచడానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఐదేళ్ళు గడువు పట్టిందని, రాష్ట్రాన్ని, ఆర్థిక అభివృద్ధిని, విధ్వంసకర దుస్థితిలోకి చేర్చిన ఘనత కూడా వైసీపీ వారిదేనన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్ర రాష్ట్రాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు విడుదల చేయడంలో ఆలస్యం అవుతుండడంతో అన్నదాత సుఖీభవ పథకం జాప్యమైందని, పాఠశాలల పునః ప్రారంభానికి ఒకరోజు ముందే తల్లికి వందనం అందజేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉందన్నారు.

# దివ్యాంగులకు,వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకే రేషన్

## - ఆర్డిఓ ఎంవి రమణ



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ షాపుల వద్దకే రేషన్ పంపిణీ విధానాన్ని జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవి రమణ మంగళవారం తనిఖీ నిర్వహించారు.మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ 1 షాప్‌ను తనిఖీ చేసి రేషన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు అనంతరం మెట్టగూడెంలోని మంచంలో ఉన్న అనగాని చిట్టెమ్మ, కాశ గాని కనకదుర్గకు స్వయంగా వెళ్లి రేషన్ అందించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రేషన్ షాపుల వద్ద ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేస్తారని అలాగే దివ్యాంగులకు వృద్ధులకు స్వయంగా రేషన్ డీలర్లు ఇంటికి తీసుకువెళ్లి రేషన్ అందిస్తారని తెలిపారు. ఆమె వెంట తాసిల్దార్ టి.సాయిబాబా ఆర్డీవో సిసి సీనియర్ అసిస్టెంట్ హరిబాబు వీఆర్వో పణి కుమార్, సిబ్బంది ఉన్నారు.

# వృద్ధులు,విభిన్న ప్రతిభావంతులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు నేరుగా ఇంటికే రేషన్





**- రేషన్ షాప్ డీలర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**
**- సమస్యలు ఉంటే కమాండ్ కంట్రోల్ 1800 425 6453కు కాల్ చేయాలి**

**ఏలూరు,జూన్ 3:** ఏలూరు నగరంలో పలు ప్రదేశాలలో వృద్ధులు, విభిన్నప్రతిభావంతులకు ఇళ్ళకి వెళ్లి రేషన్ పంపిణీని మంగళవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏలూరు నగరంలోని 23 వ డివిజన్ ఫిరంగులదిబ్బలో 83 సంవత్సరాల కె.నాగమ్మ,80 సంవత్సరాల ఏ.సుబ్బలక్ష్మి, 66 సంవత్సరాల ఆర్. మహాలక్ష్మి ఇళ్ల వద్ద రేషన్ షాపు డీలర్రేషన్పంపిణీ చేస్తుండగా కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేసి, రేషన్ను కలెక్టర్ స్వయంగా లబ్దిదారులకు అందించారు. రేషన్ పంపిణీ పట్ల వారి సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ చేస్తున్న సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్నారా లేదాఅనే విషయాన్నీ పరిశీలించి, లబ్దిదారులను కూడా అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ విధానంపట్లవారుసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు,మంచానికి పరిమితమైన వారికి బియ్యం, పంచదార వంటి రేషన్ సరుకులను కార్డుదారులు ఇంటివద్దకే రేషన్ షాపు సిబ్బంది వచ్చి అందిస్తారు కలెక్టర్ చెప్పారు.

ప్రతీ రేషన్ షాప్ పరిధిలో 65 సంవత్సరాలపైన వయస్సు కలిగిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, మంచానికి పరిమితమైన వారి వివరాలు సంబంధిత రేషన్ షాప్ డీలర్ల వద్ద ఉన్నాయని, వారందరికీవారిఇంటివద్దే రేషన్సరుకులు అందిస్తార న్నారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి సమస్య ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 18004256453 నెంబర్కు కాల్ చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. ఆర్డీఓఅచ్యుత్అంబరీష్, తహసీల్దార్శేషగిరిరావు ,స్థానికప్రముఖులురామకృష్ణ,ప్రభృతులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి - ప్రకృతిని కాపాడండి

**- 5న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం**
**- జిల్లాలో 4.50 లక్షలు మొక్కలు నాటాలని లక్ష్యం**



**ఏలూరు,మేజర్న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 5న జిల్లా వ్యాప్తంగా 4.50 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున మొక్కలు నాటే కార్యక్రమంపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓ లు,తహసీల్దార్లు, ఈఓపి ఆర్ డిఓ అధికారులతో టెలీకాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జూన్, 5వ తేదీన పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, ఏలూరు జిల్లావ్యాప్తంగా 4.50 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లాలోని 27 మండలాల్లో ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందన్నారు. జెడ్పి ఆధ్వర్యంలో 74,790, డ్వామా ఆధ్వర్యంలో 60,750, డిఆర్డిఏ ఆధ్వర్యంలో 54వేలు డిపివో ఆధ్వర్యంలో 33,750, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 33,750, విద్యాశాఖ ఆధ్వర్యంలో 27వేలు, మెప్మా ఆధ్వర్యంలో 25,000, హౌసింగ్ ఆధ్వర్యంలో 27వేలు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 18,900, ఐడిడిఏ ఆధ్వర్యంలో 17,500, ఇలా మొత్తం 27 శాఖల ఆధ్వర్యంలో జూన్ 5వతేదీన 4.50 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా తీసుకున్నామన్నారు.సమీపనర్సరీల నుండి మొక్కలను తీసుకుని ఈనెల5న నాటేందుకుసిద్ధంకావాలని అధికారులను ఆదేశించారు.

# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేయాలి

**- మరో రెండు డయాలసిస్ మిషన్లతో సెంటర్ ప్రారంభించాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రెడ్ క్రాస్ వద్దవున్న రెండు డయాలసిస్ మిషన్లకు అదనంగా మరో రెండు డయాలసిస్ మిషన్లతో డయాలసిస్ సెంటర్ ను త్వరగా ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రెడ్ క్రాస్ కార్యవర్గానికి సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్, కమిటీ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ కె.వెట్రి సెల్వి వారిని మర్యాదపూర్వకంగా కలిసి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న కార్యక్రమాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాయ్ హాన్ కాఫీ లిమిటెడ్ వారు అందిస్తామన్న మరో రెండు మిషన్లతో రక్త యూనిట్ల నిల్వలను పెంచి రెడ్ క్రాస్ బ్లడ్ బ్లెడ్ కేంద్రంలో నాణ్యమైన, సురక్షితమైన రక్తాన్ని అవసరమైన ప్రజలకు అందించేలా కృషి చేయాలన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సేవా కార్యక్రమాలలో ప్రథమ స్థానంలో ఉండేలా కమిటీ సభ్యులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, అందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఏలూరు శాసనసభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య( చంటి) మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను జిల్లాలోని ప్రజలకు అందించే విషయంలో ఏలూరు నియోజకవర్గం తరపున తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఒక ఎకరం స్థలంను రెడ్ క్రాస్ సొసైటీకి కేటాయించాలని కోరగా ఈ విషయాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జె.సత్యనారాయణ రాజు, ట్రెజరర్ ఎన్.బ్రహ్మానందం, ఆడిటర్ జి.శ్రీకాంత్, కార్యదర్శి బి.బెన్నీ,కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్ మేతర అజయ్ బాబు, ఎం వివి నాగేశ్వరరావు, కే. శ్రీనివాస్, ఎం.మురళీకృష్ణ, పి.శ్రీరామరాజు బి.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 'పాకా'కు స్వాగతం పలికేందుకు వెళ్లిన బిజెపి శ్రేణులు



**నరసాపురం మేజర్న్యూస్ :** రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగాజిల్లాకువస్తున్నపాకా సత్య నారాయణకు స్వాగతం పలికేందుకు నర్సాపురం నుండి బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. మంగళవారం ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, రైల్వే బోర్డు సభ్యులు నడిపూడి పెద్దిరాజు జెండా ఊపి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు.మండల అధ్యక్షుడు మెరుగువ్వల నాగ దిల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బైక్ ర్యాలీతో భీమవరం మండలం ఉప్పులూరు మురుక్కాలవ దగ్గరకు స్వాగతం పలికేందుకు వీరంతా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బాల వెంకటేశులు,ప్రసాదరాజు,పులి శ్రీను,సుబ్బరాజు, మండల ఓబీసీ అధ్యక్షుడు విజయకృష్ణ, ఇబ్బ తంగిలి, సత్యనారాయణ, ఇంజుమూరి సురేషు,మామిడి చెట్టు సత్యనారాయణ, కాశిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్కు గుడ్ బాయ్ : ఎంపీడీవో



**కుక్కునూర్,మేజర్న్యూస్ :** ప్లాస్టిక్కు గుడ్ బాయ్ చెప్పండని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధికారులకు ప్రజలకు హొటల్స్ షాపులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు బదులు జూట్ లేదా క్లాత్ బ్యాగులు వాడాలని ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు అందరూ మీ మీ పరిధిలోని షాపుల యాజమాన్యాలకు హొటల్ యాజమాన్యానికి ప్రజలకు మంచి అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ కాలుష్యం నుంచి మన కుక్కునూరు మండలాన్ని పూర్తిగా విముక్తి కలిగిందామని ప్లాస్టిక్ బయో డి గ్రేడిబుల్ కాదని ప్రకృతిని నాశనం చేస్తుందని పశు వులకు పక్షులకు మనుషుల ఆరోగ్యానికి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు హాని కలిగిస్తాయని వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండ అవరోధన కలిగిస్తాయని ప్లాస్టిక్ బ్యాగ్లు ఉన్నచోట మొక్కలు మొలకెత్త వని భూసారం దెబ్బతింటుందని భవిష్యత్తు తరాల కోసం ప్లాస్టిక్ ను నిర్మూలించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధర్మ గోవిందు ఎంఆర్సి రమేష్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుడికి సిఎం సహాయ నిధి నుండి 15,700 సహాయం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణ 1వార్డుకు చెందిన గణేశుల పవన్ కళ్యాణ్ కు సహాయనిధి నుండి రూ 15,700ను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అందించారు. జనసేన క్రియాశీలక సభ్యుడైన పవన్ కళ్యాణ్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలు పాలు కావడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో జనసేన పార్టీ తరఫున అందించే క్రియాశీల సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా ఆపదలో ఉన్న సభ్యులకు పార్టీ తరఫున పూర్తి సహకార సహకారాలు అందిస్తామన్నారు.

# దోమల నివారణతోనే మలేరియాకు అడ్డుకట్ట




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** దోమలు మానవాళికి ప్రధాన శత్రువులుగా పరిణమించయని, దోమలద్వారా మలేరియా డెంగు తదితర అనారోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి" మలేరియాఅంతం-మనతో" సాధ్యపడుతుందని,దో మల నిర్మూల ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పీఎస్ఎస్ ప్రసాద్ మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదవేగి ఆశాడే కార్యక్రమంలో "మలేరియా వ్యతిరేక మాసొస్తవ" కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగంగా మలేరియా అధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో జ్వరాలు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యునిచే పరీక్షించుకుని వైద్య చికిత్స పొందాలని మలేరియా కారకదోమ మంచి నీటిలో పెరిగి మన గృహాల్లో ఉండి మన రక్తాన్ని తాగి మనకే ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన డెంగు, మలేరియా,చికెన్ గునియా, మెదడవాపు మొదలు అంటు వ్యాధులు వ్యాప్తి చేసే దోమలు మనకు నిజమైన శత్రువులు అని, దోమలు పెరిగే స్థలాలైనా నీటి నిల్వ ప్రాంతాలు డ్రమ్ములు, మూతలు లేని నూతులు, టైర్లు,పగిలిపోయిన వస్తువులు, కొబ్బరి బొండాలు,సంపులు, రుబ్బురోలు, ఎయిర్ కూలర్స్,ఫ్రిజ్ వెనుక బాక్సు మొదలగు స్థలాలలో దోమలు పె రుగుతాయి కాబట్టి ప్రజలందరూ వారానికి ఒకటి లేక రెండుసార్లు నీటి నిలువ ప్రాంతాల్లో క్లీన్ చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల డాక్టర్ భార్గవి ,అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రోజ్ మేరీ మంగమ్మ పీహెచ్ ఎన్,హెల్త్ సూపర్వైజర్స్ రమేష్, యామిని,సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు ,ఆరోగ్య కార్యకర్తలు (ఎం ఎఫ్), ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పెనుగొండలో పెళ్ళింట విషాదం

## గ్యాస్ పైప్ లీక్ అయి మంటలు

**- పెళ్ళి కొడుకుతో సహా ఏడుగురికి గాయాలు**



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండలో కొండపల్లి వారి వీధిలో నివాసముంటున్న ఇవ్వల నాగేశ్వర రావు ఇంటిలో అతని కుమారుడైన శ్రీనివాసరావు వివాహము బుధవారం 4వ తేదీన జరగవలసి ఉన్నది. వివాహము నిమిత్తము బంధువులు అందరూ రాగా ఉదయం సుమారు 9 గంటల సమయములో బంధువుల కొరకు గ్యాస్ స్టవ్ పై టిఫిన్ తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తూ గ్యాస్ పైపు లీక్ అయ్యి అకస్మాత్తుగా మంటలు చెలరేగి వంటలు చేయుయచున్న బంధువులకు అయినపర్తి లక్ష్మీ వయస్సు 58 సం.లు కాళ్ళూ, చేతుల, పొట్ట, వీపు మీద,కవిటం నాగమణి, వయస్సు 42 సం.లు, చేతులు, ముఖము, పొట్ట, వీపు మీద,కవిటం సూర్య హనుమంత రావు, వయస్సు 54 సం.లు కాళ్ళూ, చేతుల మీద,కవిటం సత్యవతి, వయస్సు 55 సం. లు ఎడమ కాలు మీద,కవిటం నరసింహ మూర్తి, వయస్సు 55 సం.లు చేతులు ముఖము మీద,మాచవరపు వీరేంద్ర, వయస్సు 29 సం.లు కుడి చేయి, కుడి కాలి మీద కాలి బొబ్బలు వచ్చి గాయాలయ్యాయి పెళ్లి కొడుకు ఇవ్వల శ్రీనివాసరావుకు కూడా చేతులు, కాళ్ళు,ముఖము మీద కాలి బొబ్బలు వచ్చి గాయములు అయ్యాయి అందరూ పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తము చేరారు.వైద్యులు చికిత్స చేయుచున్నారు. ప్రస్తుతము ఎవరకి ప్రాణాపాయము లేదు అని వైద్యులు చెప్పారు.

### క్రికెట్ టోర్నీలో విజేతగా నిలిచిన

## జగన్నాథపురం



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌టిఆర్ మెగా క్రికెట్ టోర్నీలో విజేతగా నిలిచిన జగన్నాథ పురం విరాట్ 11 టింకు 50,116 రు.లు రన్నర్ గా నిలిచిన కన్నాయ గుట్ట టీమ్ కు 25,116 రు.లు,తృతీయ బహుమతి 12,116రు.లు కుకునూరు మండలం దాచారం క్రికెట్ టీమ్ కు టిడిపి మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ చేతుల మీదుగా అంద జేశారు.మంగళ వారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజంగా తీసుకుంటేనే భవిష్యత్తులో మరింతగా రాణించ వచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాఖమూరి సంజీవులు, కట్టం రాంబాబు కొమ్మన వేంకటేశ్వర రావు,పసుపులేటి లక్ష్మయ్య,కోటి పల్లి ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## తోటి వారికి సహాయ సహకారాలు అందించడమే న్యాయకత్వ లక్షణం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**ద్వారకాతిరుమల సెక్టార్ జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు.ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాసం 2.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నాయకత్వం ,సాధికారకత లో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ నాయకత్వం లక్షణాలు అంటే మనం చేసే పనిలో కానీ చదువులో కానీ తీసుకునే బాధ్యతలో కానీకచ్చితతత్వం, సమర్థత, పెంపొందించుకోవడంతో పాటు తోటి వారికి మన పరిధికి లోబడి సహాయ సహకారాలు అందించడం మంచి నాయకత్వం అవుతుంది అని ఆమే వివరించారు. సచివాలయం 2జి ఎంఎస్‌కె లక్ష్మి సుజన మాట్లాడుతూ సాధికార కథ అనగా బాలికలు మంచి స్థిరమైన సరి అయిన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ. వృత్తి విద్య ఉద్యోగ వ్యాపార వివాహ విషయాలలో ఎంపిక చేసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటం.అంతేకాకుండా ఆర్థిక స్వతంత్రాన్ని రాజకీయ అధికారాన్ని కలిగి ఉండటం అని వివరించడం జరిగింది.పని ప్రదేశాలలో పురుషులకు స్త్రీలకు వేతన సమానంగా ఇవ్వడం మరియు స్త్రీలకు గల రక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.2001 లో ప్రారంభించిన జాతీయ మహిళా సాధికార కథ విధానం వలనే మహిళలకు వృత్తి విద్య వ్యాపార రంగాలలో రిజర్వేషన్ కల్పించడం జరిగింది.యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా సృజన అంగన్వాడి వర్కర్లతో కిషోరి బాలబాలికలతో యోగా సెషన్ నిర్వహించడం జరిగింది. వీటిలో భాగంగా తడాసనం,కోణాసనం త్రికోణాసనం,శ్వాస క్రియ ప్రాణాయామాలు,కపాలభాతి, గరుడాసనం, వృక్షాసనం, పాదహస్తాసనం, నౌకాసనం, శశాంకాసనం,వాయుయాన ఆసనం, వంటివి వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు,కిషోర్ బాలి బాలికలు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో మహా అన్నసమారాధన




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక పాండురంగ థియేటర్ వద్ద ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో జరిగిన హనుమాన్ జయంతి మహోత్సవముల సందర్భంగా మంగళవారం మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు మండలం పరిమళ్ల గ్రామానికి చెందిన సర్పంచి, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గంధం సతీష్ నాయకత్వంలో వీరంతా టిడిపి ఇన్చార్జి కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరినీ వలవల బాబ్జి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పరిమళ్ల గ్రామ సర్పంచ్ గొర్రెల కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఇందుకూరి నాగరాజు, వార్డు సభ్యులు గేదెల వెంకన్న పురిటి సీతయ్య , మండ జయరాజు, బద్దిరెడ్డి భోజన్న , తమ్మిరి అయ్యప్ప, డొంక రాము, అల్లం పెద్ద శీను, అల్లం శీను, తంగేళ్ల చౌదరి, దిరిశాల మల్లిబాబు తదితరులు 100 మంది టిడిపిలో చేరారు. గ్రామ అభివృద్ధి కాంక్షిస్తూ తెలుగుదేశం లో చేరినట్లు వారంతా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న పలువురు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శరీర దారుఢ్యానికి యోగ దోహదం

### : ఎంపిడిఓ శ్రీనివాస్



**ఇరగవరం మేజర్‌న్యూస్ :** శరీర దారుఢ్యానికి యోగ ఎంతగానో ఉపయోగ పడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యోగంధ్రా విజయోత్సవ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. మండలంలో వివిధ పాఠశాలలో నిర్వహించిన యోగాసన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అయన అభినందించారు. 10నుండి 18సంవత్సరాల బాలబాలికల విభాగంలో కంతేరు సచివాలయం నుండి యు.కిరణ్మయి ,ఎం.యశ్వినిలక్ష్మి, ఎం.శ్రావ్య, ఎస్.మున్నిశ్రీ,బి. భవ్యశ్రీ, 19నుండి 35 సంవత్సరాల వయస్సు విభాగంలో ఇరగవరం సచివాలయం నుండి ఏ.సౌమ్యననాగవల్లి,10నుండి 18సంవత్సరాల బాలురు విభాగంలో వి.సాయి,ఏ.గణేష్, కె. జయచంద్ర, బి.ఆదిత్య లు గ్రామస్థాయి నుండి మండలస్థాయిలో విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. ఈ విజేతలంతా జిల్లా స్థాయిలో పోటీపడనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎమ్.సుందర్రాజు, మండల విద్యాశాఖ అధికారులు ఎం.శ్రీనివాస్, ప్రసాద్,స్కూల్ ఉపాధ్యాయులు,ఎం.డి.ఓ. కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల అజెండాగా సర్వసభ్య సమావేశం జరగాలి

### - మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధి జేయంగా ప్రజల సమస్యలే అజెండాగా ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పి.శేషలత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి గురువారానికి ఏడాదిగా కావస్తుందని ఇప్పటివరకు నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణంతో పాటు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రజా ప్రయోజనకర నిర్మాణాలను పునర్నిర్మించామన్నారు. ప్రజలు ఉచితాలను కోరుకోవడం లేదనేది గత ఎన్నికల్లో తేటతెల్లమైందని ప్రజలకు ఉపాధి అవకాశాలు చూపించి ఉద్యోగాలు కల్పించాలి తప్ప వారిని ఉచితలకు అలవాటు చేయకూడదనేది తన సిద్ధాంతం అన్నారు. అయినా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రజలకు ఏది అవసరం అది నూరు శాతం చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత గ్యాస్, పింఛన్ పెంపు తోపాటు మరిన్ని పథకాలు అమలు చేస్తున్నామని రానున్న రోజుల్లో తల్లికి వందనం కూడా అందిస్తామన్నారు. ప్రజలు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్లాస్టిక్ నిషేధానికి తోడ్పడాలన్నారు. ఎవరైనా రోడ్ల పక్కన కాలవల్లోనూ చెరువుల్లోనూ చెత్త పడేస్తే వారికి జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అధికారుల వల్ల గాని నాయకులు వల్ల గాని ఇబ్బంది పడితే నిర్మొహమాటంగా నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.మండలంలో వయోవృద్ధులు వికలాంగులు కలిపి 8011మందికి డీలర్లే నేరుగా రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉందని వివరించారు. రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూర్చోవడానికి కుర్చీలు వారికి మంచినీళ్ల ఏర్పాటు కూడా చేశామని తెలిపారు. ఉద్యాన అధికారి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో రైతులు 20 రకాల పండ్ల తోటల పెంపకానికి ఉచితంగా నూరు శాతం సబ్సిడీతో అవకాశం కల్పించిందని చిన్న సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వారితోపాటు ఎంపీడీవో ఏం విశ్వనాథ్, ఇరిగేషన్ ఏ ఈ అనిల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, ఏడిఏ మురళీకృష్ణ, తదితర శాఖల అధికారులు వారి శాఖలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూర్పన రామకృష్ణ, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# నేడు జరిగే వెన్నుపోటు దినం విజయవంతం చేయండి

### - ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** నరసాపురంలో నేడు జరగనున్న వెన్నుపోటుదినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న కోరారు.ఈ మేరకు నర్సాపురంలో మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు, అమ్మ ఒడి, చేయూత, వైయస్సార్ ఆసరా, జగనన్న చేదోడు, పేదవాళ్లకు పక్క ఇల్లు, ఆటోవాలా, రైతు భరోసా తదితర, అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పరిపాలన విధానాన్ని కొనసాగించారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడంకోసం అనేక అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి సూపర్ సిక్స్, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి తల్లికి వందనం, కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఇస్తామని, వాలంటరీలకు పదివేల రూపాయలు ఇస్తామని మోసం చేశారని అన్నారు.

ప్రతి మహిళకు చేయూత, తదితర సంక్షేమ పథకాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి నేటికి సంవత్సరం పూర్తయిస్తున్న సందర్భంగా ఇంతవరకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయకపోగా, కక్షపూరితమైన రాజకీయం చేస్తూ ఎవరు ప్రశ్నిస్తే వారుపై తప్పుడు కేసులు పెడుతూ దుర్మార్గమైన పరిపాలన చేస్తున్నారని వీరన్న అన్నారు.

# చేతి వృత్తిదారులను కాపాడాలి




ఏలూరు,మేజర్ న్యూస్ : చేతి వృత్తులలోకి ప్రవేశించి వృత్తులను కబళించి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల ఉత్పత్తుల పోటీ నుండి చేతువృత్తులను కాపాడుకోవడానికి నూతన సాంకేతిక యంత్ర పరికరాలను కొనుగోలు చేయడానికి చేతి వృత్తి దారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఆర్థిక సహాయం అందించడం ద్వారా చేతి వృత్తి దారులను కాపాడాలని చేతి దారుల సమాఖ్యఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏలూరు స్ఫూర్తి భవనంలో మంగళవారం నాడు చేతి వృత్తి దారుల సమాఖ్య ఏలూరు జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కేవలం చేతి వృత్తి దారుల ఓట్లు పొందడానికి మభ్యపెట్టే వాగ్దానాలు చేయడం ఆ తర్వాత వారి సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల నిస్సహాయ స్థితిలో చేతి వృత్తిదారులు నేటి మార్కెట్ పోటీని తట్టుకోలేక తమ వృత్తులను వదిలిపెట్టి అర్ధాకలితో జీవిస్తూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు

.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ వాగ్దానాలు,బిసి,ఎస్‌సి, ఎస్‌టి,మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు నేటికీ కేటాయించలేదన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా ప్రధానకార్యదర్శి బండి వెంకటేశ్వర రావు,ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్య,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ దాంగే,కోశాధికారి పుప్పాల కన్నబాబు,జిల్లా గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం నాయకులు మాగంటి సూర్య నారాయణ,చేనేత, తదితర వృత్తి సంఘాల నాయకులు బళ్ళ కనక దుర్గారావు, యర్రా వెంకటేశ్వర్లు, బుగ్గల ప్రభాకర్, కనకంజగన్, పాటూరి నాగేశ్వరరావు, ఏ త్రిమూర్తి పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులలో పలు అంశాలపై వివరణ



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రథమ శ్రేణిశాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులలో సనారే ఫౌండేషన్, యూకే క్లబ్ ఆధ్వర్యంలో సనారే ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలుడాక్టర్ రాజ్యలక్ష్మిసిరిగినీడి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమంచి స్పర్శబిచెడ్డస్పర్శగురించి వివరించారు. తల్లి ఆ తర్వాత తండ్రి వేసే స్పర్శే మంచి స్పర్శ అని ఇంకా ఎవరైనా వేయకూడని చోట చేతులు వేస్తే అది చెడ్డ స్పర్శ క్రింద వస్తుందని , అలా జరిగితే తల్లి తండ్రికి వెంటనే చెప్పాలని ఇటువంటి అ కృత్యాలకు పాల్పడుతున్న వారి గురించి ఇంట్లో వెంటనే చెప్పాలని అన్నారు. శాస్త్రవేత్త సుబ్బారావు గుండె ఒకరోజులో లక్షసార్లు పైగా కొట్టుకుంటుంది అనిచెప్తూ ఆరోగ్య పరిరక్షణ గురించి వ్యాయామం గురించి స్వయంగా మానిటర్ చేసుకోవడాన్ని తెలియజేశారు. గిల్లి శ్రీనివాస్ యోగ,డాన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ కార్యదర్శి బండి స్వర్ణలత,కోశాధికారి రంగినీడి భరణి,సభ్యురాలు గంటా వెంకటరమణ, ప్రిన్స్ప్రవీణ్,జీవన్ కుమార్,ఆత్మురిరమ ,విక్టర్,హారికతదితరులు పాల్గొన్నారు.ఈ వేసవి విజ్ఞాన తరగతులలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు ,పోటీలలో విజేతలకు బహుమతులు ఐదవ తేదీన జరిగే జరిగేముగింపు సభలో అంద చేస్తారని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

## నేడు జరిగే వెన్నుపోటు దినం జయప్రదం చేయండి : స్టాలిన్ బాబు

**యలమంచిలి,మేజర్‌న్యూస్:** తమ అధినేతమాజీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినం నిరసన పాదయాత్రకార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా జయప్రదం చేయాలని వైసిపి యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం 9:30 గంటలకు పాలకొల్లు వైసీపీ పార్టీ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసనతో పాదయాత్ర నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని సమర్పించనున్నట్లుఆయన తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు, పార్టీ పార్టీ శ్రేణులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొనిజయప్రదం చేయాలని ఆయన. కోరారు.

## మెగా డీఎస్సీలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** మెగా డీఎస్సీలో స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని ఎజెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం సాధన కోసం ఆదివాసి జె.ఎ.సి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహార దీక్ష మంగళవారం 20వ రోజుకు చేరింది.ఈ రిలే నిరాహార దీక్షకు ముఖ్య అతిధిగా హాజరైన ముక్కయ్య మాట్లాడుతూ మెగా డీఎస్సీలో నోటిఫై చేసిన షెడ్యూల్ ప్రాంత పోస్టులకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల చట్టం తక్షణమే చేయాలని, గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చెయాలని కోరారు. ఆదివాసీల రిలే నిరాహార దీక్షలు ప్రభుత్వాలకి కానరావా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మా డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్షలో అచ్చయ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, కోటరామచంద్రపురం సర్పంచ్ యు.బుజ్జి,ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులుకుంజ కృష్ణంరాజు, తెల్లం శ్రీను,పూసం శ్రీను, కుంజ రమేష్,ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తెల్లం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.